క్లుప్తంగా

'సీజనల్ వ్యాధులతో అప్రమత్తం'



కేటీదొడ్డి: పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులతో పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్య సహాయకుడు వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని చింతలకుంట గ్రామంలో ఆవులు ఎద్దులు, గేదెలకు మొత్తం 369 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో కార్యాలయ సబార్డినేటర్ మోహన్, గోపాల్ మిత్రలు గోపాల్ రెడ్డి, భీమయ్య, తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు సురక్షితం

మల్దకల్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని డాక్టర్ స్వరూపరాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పోషకాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్ ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

మానవపాడు: హైదరాబాద్ నుంచి శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప మాలధారులకు మానవపాడు స్టేజీ సమీపంలో గురువారం నారాయణపురం గ్రామానికి చెందిన పల్లి నరేష్‌రెడ్డి, పల్లి సతీష్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. జాతీయ రహదారి- 44 వెంటా వచ్చే అయ్యప్ప స్వామి మాలధారులకు ప్రతి ఒక్కరికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దాతలు పాల్గొన్నారు.

ధర్మయుద్ధ మహాసభలో ఎమ్మార్పీఎస్ నాయకులు



శాంతినగర్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ధర్మయుద్ధ సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా హాజరయ్యారు. కొంకల భీమన్న మాదిగ, ఆంజనేయులు మాదిగ, ఏలీష మాదిగ, మధు మాదిగ, ఏసేపు మాదిగ, రాజశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు దేవరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు



ధరూరు: మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతోంది. గురువారం మండల పరిధిలోని గుడ్డెందొడ్డి, మాల్‌దొడ్డి తదితర గ్రామాల్లో మండల కాంగ్రెస్ నాయకుడు కురువ శ్రీనివాసులు, గుడ్డెందొడ్డి నర్సింహులు, టీపీసీసీ మీడియా కో ఆర్డినేటర్ ధరూరు రవి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యన్న, మాజీ ఎంపీటీసీ సహదేవులు, కురువ పల్లన్న, శివన్న, జయన్న, నర్సింహులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అలంపూర రూరల్: అలంపూర్ మండల పరిధిలోని లింగన్‌వాయి గ్రామంలో గురువారం కర్నూలు జిల్లా రేమాట గ్రామనికి చెందిన కురువ శాంతన్న ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా 4.5 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో కర్నూలుకు తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు.

మాతాశిశు సంరక్షణకు కృషి చేయాలి

గద్వాల క్రైం: మాతాశిశు సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. టీబీ, కుష్టు, అసాంక్రమిత వ్యాధుల నివారణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ అంశాలపై సిబ్బందిని సమాచారం అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి సిద్ధప్ప, సంధ్యా కిరణ్మయి పాల్గొన్నారు.

ఈ రోడ్లకు మోక్షమెప్పుడో



మాన్‌దొడ్డి- తుమ్మిళ్ల మార్గంలో కంకర వేసి వదిలేసిన రోడ్డు

- ఏళ్ల తరబడి ముందుకు కదలని పనులు
- నేటికి గుంతలమయంగా రోడ్లు
- కంకర వేసి వదిలేసిన వైనం

రాజోళి: మండల పరిధిలో ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లకు మోక్షమెప్పుడు లభిస్తుందా అని ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. శిలాఫలకాలు వేసి ఏళ్లు గడుస్తున్నా పనులు ఏ మాత్రం సాగడం లేదని వాపోతున్నారు. గుంతలమయమైన రోడ్లతో నానా ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసినా నేటి వరకు పనులు పూర్తి కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్ల కిందట.. కోట్ల రూపాయలతో

బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలోని మాన్‌దొడ్డి- తుమ్మిళ్ల, జూలకల్- తుమ్మిళ్ల, తుమ్మిళ్ల-రాజోళి, వెంకటాపురం నుంచి తనగల, పచ్చర్ల, మాన్‌దొడ్డి, మీదుగా పెద్ద దన్వాడ, చింతల్ క్యాంపు నుంచి ఆర్‌డీఎస్ కెనాల్ మీదుగా తనగల శివారు వరకు బీటీ రోడ్లను మంజూరు చేశారు. శిలాఫలకాలు నాయకులు ప్రారంభించారు కానీ పనులు తనిఖీ చేసిన నాయకులు, అధికారులు మాత్రం కరువయ్యారు. కొన్ని చోట్ల కంకర వేసి వదిలేశారు. వెంకటాపురం నుంచి మాన్‌దొడ్డి వరకు 9.5 కి.మీలకు రూ 2కోట్ల 48 లక్షలు, జూలకల్- తుమ్మిళ్ల వరకు రూ.2కోట్ల 50 లక్షలు, పెద్ద దన్వాడ నుంచి చిన్న తాండ్రపాడు వరకు రూ. 2 కోట్ల 10 లక్షలు వెచ్చించారు. కానీ పనులు మాత్రం నేటికి సాగడం లేదు. మాన్దొడ్డి నుంచి తుమ్మిళ్ల వరకు రూ.2 కోట్ల 20 లక్షలు, చింతల్ క్యాంప్ నుంచి ఆర్‌డీఎస్ కెనాల్ వరకు కూడా రూ.2 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టగా కంకర వేసి మమ అనిపించారు.

గ్రామాలకు రాకపోకలు కరువు..

గతంలో ఉన్న మట్టి రోడ్లపైనే కాలం వెల్లదీసే తమకు బీటీ రోడ్లు వేస్తున్నారని రాకపోకలు పెరుగుతాయని.. అవస్థలు తప్పనున్నాయని వ్యాపారాలు, రైతులు, విద్యార్థులు ఆశగా ఎదురు చూశారు. కానీ కనీసం మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా రోడ్ల తీరు మారడం లేదని ఇలాగైతే గ్రామాలు ఎలా అభివృద్ధి ఎలా చెందుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

శిలాఫలకాలు మాత్రమే వేశారు..



వెంకటాపురం నుంచి మాన్‌దొడ్డికి వెళ్లే రోడ్డు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నాయి. రోడ్డు మంజూరైందని గత ప్రభుత్వ హయాంలో శిలాఫలకాలు కూడా వేశారు. కాని నేటి వరకు మండలంలో చాలా గ్రామాల్లో పనులు ప్రారంభించ లేదు. మాన్‌దొడ్డి నుంచి తుమ్మిళ్లకు వెళ్లి అక్కడ నుంచి రాజోళికి వెళ్లేందుకు దూరం తగ్గుతుంది. కానీ కంకర రోడ్డుపై ప్రయాణం చేయలేక దూరమైనా సరే వేరే మార్గాలపైనే ప్రయాణం చేస్తున్నాం.

ఖలీల్, మాన్‌దొడ్డి

బిల్లుల జాప్యంతో నెమ్మదిస్తున్న పనులు..

బిల్లుల జాప్యం కారణంగా రోడ్ల మరమ్మతు పనులు నెమ్మదిస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తి కాలేదు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చిస్తాం. ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తాం.

భరత్ కుమార్ రెడ్డి, పీఆర్ ఏఈ

కొనసాగుతున్న ఇంటింటి సర్వే



అయిజలో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు

ధరూరు: మండల పరిధిలోని పారుచర్లలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను గురువారం జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ సీఈఓ కాంతమ్మ పరిశీలించారు. సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడారు. సర్వే పాదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: అలంపూర్ మండల పరిధిలోని గొందిమల్ల, కోనేరు, బుక్కాపూర్‌లో ఇంటింటి సర్వేను గురువారం జెడ్పీ సీఈఓ కాంతమ్మ, ఎంపీడీవో పద్మావతి పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అయిజ: ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం హౌస్ హోల్డ్ సర్వే ఎన్యూమరేటర్లు కొనసాగించారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీలో మేనేజర్ అశోక్ రెడ్డి, మండలంలో ఎంపీడీఓ వెంకటయ్య సర్వే పనులు పరిశీలించారు.

మానవపాడు: మండలంలోని చెన్నిపాడు, బోరవెల్లి, ఏ.బుద్ధిపాడు గ్రామాల్లో గురువారం మండల ప్రత్యేక అధికారి సక్రియ నాయక్, ఎంఈవో శివప్రసాదు, ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర సర్వే చురుగ్గా సాగుతోంది. అధికారులు ముందుగా స్టిక్కరింగ్ పనులు చేపడుతున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లొద్దని తహసీల్దార్ నరేందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యూమరేటర్లకు సర్వేలో నెలకొన్న సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



పారుచర్లలో సర్వే పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ కాంతమ్మ



షాబాద్‌లో సర్వే పరిశీలిస్తున్న తహసీల్దార్

చదరంగంతో మేధస్సుకు పదును



ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు

గద్వాలటౌన్: చదరంగం పోటీల నిర్వహణతో విద్యార్థుల మేధస్సుకు పదును పెరుగుతుందని డీవైఎస్‌ఓ బీఎస్ ఆనంద్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్ అన్నారు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14, అండర్-17 బాల, బాలికలకు చదరంగ పోటీలు నిర్వహించారు. గురువారం ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. మానసిక వికాసాభివృద్ధికి చదరంగం పోటీలు ఎంతోగానో దోహదం చేస్తాయన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో 225 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ నెల 8న వనపర్తి జిల్లాలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో వారు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, బీసన్న, నరేష్, ఆనంద్‌కుమార్, నగేష్‌బాబు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చే వరకు పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

గద్వాల అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీఆర్‌ఎస్వీ తరుపున నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్‌ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని.. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో బీఎడ్, టీటీసీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ నాయకులు మాజ్, మాధవ్, భువన్, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



ఉండవెల్లి: మండల కేంద్రంలోని షాపుల యజమానులకు, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్, సిలిండర్‌లో మంటలు రావడం తదితర ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇన్‌చార్జి ఫైర్ అసిస్టెంట్ కురుమూర్తి వివరించారు. కార్యక్రమంలో ఫైర్ కానిస్టేబుల్లు విజయ్ గౌడ్, రాజ్ కుమార్, డ్రైవర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

'ధర్నా విజయవంతం చేయాలి'



అయిజ: మైనర్ బాలిక రాజేశ్వరి మృతికి కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేయాలని శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాకు వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని బహుజన రాజ్య సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలు బహుజన రాజ్య సమితి నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో మత్తిళి, ఏలియా, దివాకర్, కిష్టన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతో యువకుడి వాగ్వాదం

ధరూరు: మండల పరిధిలోని రేవులపల్లి పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. జాంపల్లికి చెందిన వీరేష్ అనే యువకుడు వీడియో తీస్తూ పోలీసులతో వాదనకు దిగాడు. మూడు నెలల క్రితం గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నానని.. విచారణ పేరుతో పోలీసులు తన భార్యను పోలీసు స్టేషన్‌కు పిలిపించి తనను వాళ్ల కటుంబ సభ్యులకు బలవంతంగా అప్పగించినట్లు తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడే న్యాయ పోరాటం చేస్తానని వాదనకు దిగాడు. ఎస్సై షుకూర్‌ను వివరణ కోరగా... ఆగస్టులో గ్రామానికి చెందిన మేజర్ అమ్మాయి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని.. రామేశ్వరంలో ఉందన్న సమాచారంతో అక్కడి నుంచి అమ్మాయిని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆ అమ్మయి పేరెంట్స్‌తో కలిసి వెళ్లేందుకే సుముఖత చూపిందని పేర్కొన్నారు. ఇటీవల అమ్మాయి తరపు వాళ్ల వీరేష్ కుటుంబ సభ్యులపై దాడికి దిగడంతో ఆ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేశామని తాము చెప్పేదేమి వినకుండా వీరేష్ వాగ్వాదానికి దిగినట్లు పేర్కొన్నారు.

'సభ్యుల ఆర్థిక వృద్ధికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న ఏపీడీ శ్రీనివాస్

గట్టు: బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వీఓఏలు కృషి చేయాలని ఏపీడీ శ్రీనివాస్ అన్నారు. రుణాలు సకాలంలో చెల్లించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గురువారం గట్టు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం సాంబశివుడు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, వీఓఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణం తీసుకున్న సభ్యురాలు మృతి చెందితే బీమా వర్తిస్తుందని తెలిపారు. 3 బర్రెలు లేదా ఆవులు, కోళ్ల పరిశ్రమ ఉన్న సభ్యులు ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. రికార్డులు, సమావేశాలను క్రమం తప్పక వీఓఏలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడం బాధ్యత



ఉత్తనూరులో ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గట్టులో చెకుముకి పోటీలో పాల్గొన్న విద్యార్థులు

అయిజ: విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతని ఉత్తనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉత్తనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల స్థాయి టాలెంట్ టెస్టును 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు సైన్స్‌పై మక్కువ పెంచే విధంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యం పరిశీలన

మానవపాడు: మండలంలోని బోరవెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ శివ ప్రసాద్, ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పఠన నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: మండల పరిధిలోని ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం చెకుముకి పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గౌరీశంకర్ తెలిపారు. విద్యార్థులకు సైన్స్‌పై మరింత పరిజ్ఞానం పెపొందించేందుకు పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంపత్ కుమార్, జయరాజ్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు: గట్టు ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మూఢ నమ్మకాలు, విజ్ఞాన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం నర్సింహులుగౌడ్, ఉపాధ్యాయులు రమేష్, వెంకటేష్, నర్సింహులు, పరుశరాం, వీరేష్, మధుసూదన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలం పరిరక్షణకు కార్యాచరణ

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలోని సంత స్థలాన్ని రక్షించుకునేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని స్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడు బాలస్వామి అన్నారు. ఎన్నో ఏళ్లుగా సంత స్థలం వివాదం కొనసాగుతుంది. పట్టాదారులైన పూజారులకు అనుకూలంగా ఇటీవల హైకోర్టు తీర్పు ఇవ్వడంతో పట్టణవాసులు పార్టీలకు అతీతంగా సంత స్థలాన్ని కాపాడుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు వేణుగోపాలస్వామి భూమి పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ఈనెల 9 నుంచి సుభాష్‌చౌరస్తాలో పెబ్బేరు, మండల ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపడతామన్నారు. అనంతరం సంత స్థలానికి సంబంధించిన సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేసేందుకు తహసీల్దార్, ఆర్డీవోలతో పాటు హైదరాబాద్‌లో జరిగే ప్రజా దర్బార్‌కు వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రాలను ఇస్తామన్నారు. పట్టణంలో వంటావార్పు, నిరసన ర్యాలీలు, బంద్ వంటి కార్యక్రమాలను చేపడుతామని స్పష్టం చేశారు. దీంతో పాటు పెబ్బేరు నుంచి వనపర్తి వరకు పాదయాత్ర చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, సహదేవుడు, సంతోష్, ఎల్లస్వామి, వర్తకవ్యాపారులు, పట్టణ వాసులు, సంత కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

వనపర్తికి షటిల్ సర్వీసులు నడపండి



మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎండీ జబ్బార్

అమరచింత: మండల కేంద్రం నుంచి వనపర్తికి ఆర్టీసీ షటిల్ బస్సు సర్వీసులను నడపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి, అమరచింత మున్సిపల్ వైస్‌చైర్మన్ జీఎస్ గోపితో కలిసి డిపో మేనేజర్ వేణుగోపాల్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన తర్వాత ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుస్తాయని ఆశించిన ప్రజలకు నేటికీ నిరాశే మిగిలిందన్నారు. అమరచింత మున్సిపల్, మండల కేంద్రంగా ఉన్నా జిల్లా కేంద్రానికి నేరుగా బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆత్మకూర్ పట్టణానికి వచ్చి వనపర్తికి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డిపో మేనేజర్ స్పందిస్తూ బస్ సౌకర్యం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

టూరిజం భవన మరమ్మతుకు నిధులు మంజూరు



శ్రీరంగాపూర్: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని టూరిజం భవనం కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉండటంతో మాజీ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి టూరిజానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రూ.50లక్షల నిధులు మంజూరు చేయించారు. గురువారం రాజేంద్రప్రసాద్ టూరిజం శాఖ అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా టూరిజం భవనం నిరుపయోగంగా మారిందన్నారు. టూరిజం భవనం పూర్వవైభవం తీసుకొచ్చేందుకు నిధులు మంజూరు చేసిన మంత్రికి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి రాజేంద్రప్రసాద్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లస్వామి, గోవింద్, రాంచందర్, రాములు, రాజు తదితరులు ఉన్నారు.

విరాళాల అందజేత



పెబ్బేరు రూరల్: పట్టణ సమీపంలో గల అ య్యప్ప ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మి స్తున్న కమ్యూనిటీ హాల్ కోసం కర్నూల్‌కు చెందిన పుల్లయ్యశెట్టి కుమారులు మోహన్‌శెట్టి, రాఘవేంద్రశెట్టి, మోహన్‌శెట్టి తమ వంతుగా రూ.20,116, మల్లికార్జున్‌రెడ్డి రూ.10,116, దొడ్ల దయానంద్ 20 సిమెంట్ బస్తాలు, సత్యానందరెడ్డి రూ.5,116, శేర్‌పల్లికి చెందిన మహానంది యాదవ్ రూ.12వేలు విరాళంగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో గురుస్వాములు వడ్డె ఈశ్వర్, కర్నాటి శ్రీనివాస్‌గౌడ్, జి.బాలవర్ధన్, కిషోర్ తదితరులు ఉన్నారు.